







దేశాధినేతలకే అధినేత, ఏడుకొండలవాడు దైవం

దేశాధిపతి, పాలనాధిపతియైనా ఓ తల్లి బిడ్డడే- అన్నారు అప్పటి దేశ ప్రధాని పి.వి. నరసింహారావు!

అలాటి అమ్మలను, అమ్మమ్మల్నూ దీర్ఘాయురారోగ్య ఐశ్వర్యవంతుల్ని చేసిన ఏడుకొండలవాడు ఎంతెంతో గొప్పవాడు! ఆకాశరాజు కూతుర్నే వివాహం చేసుకుని ఆకాశమంత ఎత్తుకు ఎదిగిన దేవదేవుడు!

అంతటి మహత్మ్యం గల దేవదేవుణ్ణి ఇటీవల రాష్ట్రపతి, ప్రధాన మంత్రీ దర్శించుకుని ధన్యులయ్యారు.



దేశాధినేతలకు దేవతాధినేత తిరుమల శ్రీవారు
పలుమార్లు దర్శించిన పరమభక్తుడు గవర్నరు నరసింహన్



కోయల్ ఆళ్వార్ తిరుమంజనం గవర్నర్ శ్రీ ఇ.ఎస్.ఎల్. నరసింహన్, తి.తి.దే. పాలకమండలి అధ్యక్షులు– సభ్యులు

తిరుమల శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవం!
ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ పెరియకోయిల్ కేళ్వి అప్పన్ శ్రీశఠగోపరామానుజ జియ్యర్‌స్వామి (తిరుమల పెద్దజియ్యర్ స్వామి)



శ్రీవారి దర్శనానంతరం తి.తి.దే. డైరీని పాలకమండలి సభ్యులు
శ్రీ. డి.పి. అనంత నుంచి అందుకుంటున్న ప్రధానమంత్రి నరేంద్ర మేడీ!

రుచికి, సువాసనకి, ఆరోగ్యానికి నాణ్యమైన

"అజంతా"

వక్కపొడి

రవికుమార్ అండ్ కంపెని - చెన్నై
044 25204046, 26171341

చాటు పద్యమంటే నీతి విశాలత్వం

ఉ॥ వాసనలేని పువ్వు, బుధవర్గములేని పురంబు, నిత్య వి
శ్వాసములు లేని భార్య, గుణవంతుడు కాని కుమారుడున్, సద
భ్యాసములేని విద్య, పరిహాస ప్రసంగము లేని వాక్యమున్
గ్రాసము లేని కొల్వు కొరగానివి పెమ్మయ సింగధీమణీ॥

విక్రమార్క చరిత్ర అనే కావ్యాన్ని వ్రాసి ఎంతో పేరు తెచ్చుకున్నారు 'జక్కన'. చాటు కవిత్వం కూడా చెప్పాడంటారు. 'పెమ్మయ సింగధీమణీ!' అనే మకుటంతో చెప్పినవి ఆరు వృత్తాలు ఉన్నవట. ఈయన కాలంలో ఉన్నవారు, గణపవరపు వేంకటకవి అనే ఆయన 'పెమ్మయసింగధీమణి' అనే శతకం రాసినట్లు తన 'ప్రయోగ రత్నాకరం'లో చెప్పాడట. అంటే అతడు శతకం కూడా రాసి ఉండవచ్చు.

పువ్వులకు వాసన ఉండాలి. అది లేకపోతే పూలు వ్యర్థమే! పండిత వర్గం లేని పట్టణం, ఎప్పుడూ విశ్వాసం లేని భార్య, గుణవంతుడు కాని కుమారుడు. మంచి అభ్యాసం లేని విద్య, పరిహాసపు ప్రసంగం లేని వాక్యము, గ్రాసము (కబళము, మ్రింగుట) లేని కొలువు. ఓ పెమ్మయ సింగధీమణి కొరగానివే, పనికి రానివే సుమా!' అని పై పద్యానికి అర్థం.

'అమ్మా' యని పిలిస్తే ఏమమ్మా అంటుంది!
అమ్మలేని జీవి ప్రపంచంలో ఉంటుందా?
ప్రపంచానికి కమ్మదనం ఉంటుందా?

ఆమె దైవ సృష్టిలో ఒక అద్భుతం
మానవ లోకానికి ఓ అమూల్యమైన వరం - ఆమె **అమ్మ**
నిత్యం చేతులెత్తి మొక్కాల్సిన ఓ దైవ సాన్నిధ్యం
అడగకుండానే ఆకలి తీర్చి, అక్కున చేర్చుకునే అమ్మ అమృత జలధి!
పురుష జీవిత పరిపూర్ణతకు దేవుడిచ్చిన సగం
సృష్టి కొనసాగాలంటే దేవునికైనా ఆమె గర్భమే అవసరం
ఓ మానవ రూపాన్ని తొమ్మిది నెలలు ఆమే మోయాలి
పురిటి నొప్పులు బాధను ఆమే భరించాలి
తొమ్మిది నెలలు బిడ్డ జీవితానికి ఆమె జాగ్రత్తలు తీసుకోవాలి
బిడ్డ ఏడుపు తొలికేక ఆమె చెవుల్లో మారుమ్రోగాలి!
బిడ్డకు తొలిముద్దు ఆమె ఇవ్వాలి!
ఆమె వెచ్చని వొడే తొలి ఓనమాలు నేర్పాలి!
గర్భంలో కూడా బిడ్డ ఆకలి, ఆమె స్వచ్ఛమైన పాలే తీర్చాలి
మగనికి ఆలిగా, తమ్మునికి అక్కగా, అన్నకు చెల్లిగా
సృష్టికి అమ్మగా ఆమె పాత్ర పవిత్రం, అజరామరం!
ఆమె సేవలు అమోఘం, ఆమె త్యాగం అద్వితీయం, ప్రశంసనీయం
ఆమె వివేకం అనుసరణీయం
ఆమె వినమ్ర హృదయం ఆదర్శనీయం
అందుకే ఆమెను చెల్లిగా ఆదరించు, తల్లిగా గౌరవించు
అమెను అక్కగా ప్రేమతో అనుసరించు
ఆమెను భార్యగా గౌరవించు, పెత్తనం చేయకు, సమ భాగస్థురాలని గుర్తించు
ఇల్లాలిగా నీ ఇంటి దేవత అని గర్వించు
ఆమెనెపుడూ చులకనగా చూడకు..
మోహభావాల నెపుడూ మదిలో రానీయకు
నీకు దక్కలేదని కర్కశంగా ప్రవర్తించకు!
ఇలా చేస్తూ పోతే, రాబోయే రోజులలో
స్త్రీ జాతే కనుమరుగవుతుందని భారత గణాంక నిపుణులు చెప్తున్నారు
నీవు తండ్రి స్థానంలో వుండే ఆడపిల్ల కదా
అనే నిర్లక్ష్యంతో అమానుషంగా ప్రవర్తించకు!
ఆమె తెలివి తేటలను గుర్తించు. కళలను ప్రోత్సహించు
ఆమె శక్తి, యుక్తిని తక్కువగా అంచనావేసి,
గొప్ప అవకాశాలకు ఆమెను దూరం చేయకు
ఆమె పరిపక్వత చెందక ముందే పెళ్ళి పంజరంలో బంధించకు!
కనుక ప్రియమైన పురుషోత్తమా!
నీలో ఇప్పుడున్న ప్రాణం, జీవం, తల్లిగా పంచిన ఆ స్త్రీ మూర్తిదే!
నీ మానవ జన్మ దైవ సంకల్పమైతే, దానికి రూపం పోసి,
ప్రాణమిచ్చిన పవిత్ర దేవతే ఆమె!
మరి ఆ పవిత్ర దేవతపై వివక్ష చూపితే,
ఆమెను అగౌరవ పరిస్తే, ఆమెను నిందిస్తే, హింసిస్తే
దారుణంగా నాశనమయ్యేది నీవే!
స్త్రీ అంటే ఎవరో పరాయి వ్యక్తి కాదు, నీ ప్రాణి
ఆమె నీ ఇంట్లోనే నీతో వున్న చెల్లి, నీ అక్క, నీ భాగస్వామి,
నీ తల్లి అని అర్థం చేసుకో!
ఆమెను ఆదరించి నీ జన్మ ధన్యం చేసుకో
దైవాశీర్వాదాలు గెలుచుకో...
'మాతృమూర్తులకు వందనంతో'

-గుత్తం వేంకటేశ్వరరావు

(తెలుగు విద్యార్థి పత్రికకు కృతజ్ఞతలు)

Compliments from
Sri Krishna Bhat
When you come to
Holy Pilgrimage Centre Tirupati & Tirumala
WOOD SIDE ANNEXE
Opp. to Govindarajulu Temple, 20. E.car Street, Tirupathi.
WOODSIDE
HOTEL WOODSIDE
E.Car Street, Tirupathi. Ph : 2284464

SRI RAJARAJESWARI
JEWELLERY
The Oldest Jewellery Shop in Pondy Bazaar
81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.
Phones : 28152387, 28154653
The Purest Treasurer Mortal Times
Afford is Spotless Reputation

చైత్ర శుద్ధ ఏకాదశినాడు 'అమ్మ' పుట్టింది!

భువిలో తల్లి గర్భం నుంచీ ఉదయించి మాటలు వచ్చిన సందర్భంలో తొలిగా పలికే పలుకు అమ్మే! క్యార్‌కారని ఏడ్చినా నుడికారంలో అమ్మ పలుకే వస్తుంది. 'అమ్మ' వినా వేఱు దైవం లేదు. 'అమ్మ' వినా తోడు ధైర్యం లేదు. స్థైర్యం లేదు. సకల చరాచర జగత్తుకూ అమ్మే దైవం.

పరమశివుని వంటివాడు కూడా 'ఓ-మా! ఉమా!' యని పిలిచాడని పెద్దలు చెప్పారు. అమ్మ అన్న ప్రసాదిని. అన్నం పరబ్రహ్మ స్వరూపం. పరబ్రహ్మం ఎవరో కాదు; అమ్మే! పరమశివుడు జోలెపట్టుకుని 'అన్నపూర్ణ'ను అన్నం అడిగాడు.

అమ్మ కొక్కరికే బిడ్డ ఆకలి తెలుసు. అడ్డాల బిడ్డయినా, గెడ్డాలొచ్చిన బిడ్డయినా అమ్మకు అందరూ బిడ్డలే! రెండు మూడు దశాబ్దాలకు జిల్లెల మూడి అమ్మను సతీసమేతంగా వెళ్లి చూసాను. ఆ అమ్మలో మా అమ్మను మళ్లీ చూచినంత సంతోషం కలిగింది. ఆ అమ్మ నోట్లో ముద్దపెట్టినంత ముద్దుగా లాలిస్తే బోరున ఏడ్చేశాను. ఎంతోమంది మహనుభావులు ఆమె చేతి ముద్దను తిన్నారు. ఆ అమ్మ యిచ్చిన బట్టలు కట్టుకున్నారు. నాకూ, మా ఆవిడ సత్యవతికీ అలాటి అదృష్టం కలిగింది! ఇది సామాన్య అదృష్టమా!

అమ్మ చైత్ర శుద్ధ ఏకాదశి నాడు పుట్టిందన్న వార్త విన్నప్పుడు, నేను ఈ చైత్ర శుద్ధ ఏకాదశి నాడు తింటున్న అన్నపు ముద్ద- ఆ రోజు అమ్మ పెట్టిన అనుభూతే కలిగింది. 'నాయనా నీ కడుపు ఇంకా ఆకలిగా ఉన్నట్టే కనిపిస్తున్నది'- అంటూ అక్కడున్నవారితో మా దంపతులను అన్నపూర్ణాలయానికి తీసుకుని వెళ్ళమన్నది. ఇదంతా ఎందుకు వ్రాయవలసి వచ్చిందంటే 'అమ్మ' కొక్కరికే బిడ్డ ఆకలి తెలుస్తుంది.

తొమ్మిది మాసాలు మోసి పెంచిన కన్నతల్లి ప్రేమను 'అమ్మ' వద్ద తొమ్మిది సెకన్లలోనే పొందాను.

ఎంతమంది క్షుద్బాధను గ్రహించి, అన్నం పెట్టిందో ఆ అమ్మ! 'అమ్మ' తనాన్ని కమ్మగా ఎరమరికలు లేకుండా ఆదరించిన 'అమ్మ' నా కనులలో ఉన్నది.

1923 సం॥ము మార్చి 28 అనగా చైతశుద్ధ ఏకాదశి నాడు జన్మించినప్పుడు ఆ అమ్మ ఇప్పుడీ చైత్ర శుద్ధ ఏకాదశి నాడు చెంత నున్నట్లే అనిపిస్తున్నది.

'అమ్మ' ఎవరికీ ఉపదేశాలు చేయలేదు; ఉపన్యాసాలివ్వలేదు. ఒకాయన సందేశం యివ్వమని బలవంతం చేస్తూ, కోడళ్ళనూ కూతుళ్ళను సమంగా చూసుకోమన్నది. ఒక జ్యోతిష్కుడు అమ్మవద్దకు వచ్చి ఏదైనా ప్రశ్న అడగమన్నాడు. 'ఏ ప్రాణీ ఆకలితో అలమటించకుండా ఉండే రోజు ఎప్పుడు వస్తుందో చెప్పమన్నది. అమ్మకుండే క(అ)మ్మదనం ఏ ప్రాణీ ఆకలిదప్పులతో అలమటించరాదు. ఆ పుణ్యదినం యెప్పుడు వస్తుందో చెప్పమన్నది అమ్మ.

కొ(న్నే)న్నాళ క్రితం 'కుంతల'కు లభించిన కితాబు

మీరంటే నాకెంతో ఇష్టం అన్నాడు వచ్చినాయన.
'ఏలా? అని అడిగాను
ఏదో అర్థకానట్టు నా మొఖం వైపే చూస్తున్నాడు.
ఎలా నేనంటే నీకు యిష్టమని అడిగాను.
జవాబు లేదు.
మరల అడిగాను. ఎలా నేనంటే ఇష్టం!
'కుంతల' నవల చదివానన్నాడు.
నీకు నచ్చిందా- అని అడిగాను
'బాగా నచ్చింది'- యని చెప్పాడు.
చాలామంది బాగా లేదన్నారే? అన్నాను.
నాకు చాలా బాగుంది
నీ కెలా బాగుంది?
ఇంట్లో విషయం మాట్లాడుకుంటున్నట్లుగా ఉన్నది!
ఏ ఇంట్లో ఏ విషయంలో?
మా ఇంటిలో మీ నవలలోవలె చాలామంది ఆడపిల్లలున్నారు.
అది కుంతల కాదే! అక్కా చెల్లెళ్ల గుర్చి వ్రాసిన 'అనూరాధ ఆత్మకథ' నవల.
అందులోనూ అలాంటి భావాలే నన్ను హత్తుకున్నాయ్!
నా కెందుకో ఉమ్మడి కుటుంబం అంటే ఇష్టం!
ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడంతో 'మా' పోయి 'నా' వచ్చింది. నేనూ నా కుటుంబం అనే పరిధి వచ్చింది. కొన్నాళ్లు పోతే 'నేనూ! నా మేనూ అనుకోవచ్చు
ఆ 'మేను' ఎంత కాలం ఉంటుంది.?
తన 'మేను' ఉన్నంత వరకూ నేను ఉంటుంది.
ఒకొక్కప్పుడు తన 'మేను' అనే మమకారం 'తాను' ఉన్నంత వరకూ ఉండకపోవచ్చు. 'నేను' అనే అహంకారం ప్రబలవచ్చు.
'నేను' అన్నదానికి సమాధానం దొరక్క పోవచ్చు. 'నేను' ఎవరుయని ప్రశ్న ఉదయించనూ వచ్చు.

తెలుగువారి సాహితీ క్షేత్రం చెన్నపురి!

రాయల వంశజులచే సుప్రతిష్టమైన హంపీ విజయనగర సామ్రాజ్యం శిథిలమైనా శిల్పాలు కళలనొలకబోస్తున్నాయ్. ఉరుకుపరుగులెత్తే తుంగ భద్ర కెరటాల వొడిని సడలనీయ వద్దంటూ విరూపాక్షాలయం భరోసా యిస్తుంది. నదీమాతకూ విరూపాక్షాలయానికి నడుమ హంపీ శంకర పీఠమున్న సంగతి మనకెవరికీ ఎరుకలేదు. ఐదువందల యాభై యేండ్ల క్రితం మాట కావున మన జ్ఞాపకమునందుండక పోవచ్చు! మరి యే పోయే కాలం వచ్చిందో మనం నిర్మించుకున్న చెన్నపట్నంలో తెలుగు శోభ కనుమరుగవుతుంది. చెరిగి పోతుందేమోనన్న క్షోభ జ్వలిస్తూంది! మనం ఘనంగా కలలు కంటాం.

కనురెప్పలు రెండిటినీ, సువిశాల రెప్పలేసి సువిశాల తెలుగు సాహితీ కాణాచిని కనిపించకుండా చేసింది చెన్నయ్! విస్తరించిన తెలుగు భాష రూపు ల్నెవరో విరిచారు. కనులు మూసినా ఆ ప్రశ్నే. కనులు తెరిచినా ఆ ప్రశ్నే కలవరపెడుతుంది.

మహా క్షీర సముద్రం మా పెరట్లో చెరువులా ఉంది. బిందెలతో పాలును తీసుకుని వెళ్ళండి. ఆకసాన మెదిలే మేఘాలు మా యింటి తరవాణి కుండల్లా ఉన్నాయ్. ఆవకాయ నంజుకుని తినాలని ఉంది.

కదిలే రథాల్లా, నడిచే మేడల్లా, సీతాకోక చిలుకల్లా, తెరచాప లెత్తుకుని, కెరాటలను దాటించుకుని, ఇక్కడ తెలుగు సాహితీ తోరణాలను తెలుగు రాష్ట్రాలకు పంపేవాళ్ళం. జాలర్లు వల వేసుకుంటూ వచ్చినట్లు అక్కడక్కడ నుంచీ సాహితీ శిరోమణులు చెన్నయ్ వచ్చేవారు! గురుమ్ ప్రకాశయేత్ ధీమాన్! యని- ఇక్కడే ఉన్న ఎందరెందరో తెలుగు సాహితీ గురువులతో సాహితీ గోష్ఠులు జరిపేవారు. సాహితీ సభలు జరిపేవారు. ఆ సేతు శీతనగంలోని తెలుగువారికీ చెన్నపట్నమే తెలుగు సాహితీ రాజధాని. సాహితీ కాణాచి! ఇప్పుడూ, ఆ పేరును నిలబెట్టుకుంది.

Beautiful City - Beautiful Hotel

Foreverar your Serivice in the Heart of Visakhaparnam

HOTEL Daspalla

Suryabagh, Visakhapatna - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225

శ్రీ భగవద్గీతా మకరందం!

శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు

105

పదునెనిమిదవ అధ్యాయము - మోక్ష సన్న్యాస విభాగయోగము

50. సిద్ధిం ప్రాప్తో యథా బ్రహ్మతథాఽఽప్నోతి నిబోధ మే
సమాసే నైవ కౌన్తేయ! నిష్ఠా జ్ఞానస్య యా పరా.

వ్యాఖ్య :- 'పరబ్రహ్మమును పొందు విధానమును, జ్ఞానము యొక్క పరాకాష్ఠను తెలుపబోవుచున్నానని భగవానుడు సెలవిచ్చుట వలనను గీత పరిసమాప్తము కాబోవుచున్నందున గీతాసారమంతయు సంక్షేపముగా (సమాసేనైవ) తెలుపబడనున్నందు వలనను ఈ ఘట్టము అతిముఖ్యమైయున్నది. దీనిని ముముక్షువులు బహుజాగ్రత్తగా గమనింపవలయును. ఏలయనిన గీతసారమిచట తెలుపబడుచున్నది.

'సమాసేనైవ'- యుద్ధమారంభింపబడనున్నందున, ఇక అధికముగా చెప్పుటకు సమయము లేనందుచే సంక్షేపముగా తెలుపదలంచి యుండవచ్చును. లేక ఇంత వఱకు అనేక ధర్మ రహస్యములను చెప్పెను, గావున, ఇక నధికముగ చెప్పనవసరము లేదని యెంచి సారమంతను సంక్షేపముగా చెప్పదలంచి యుండవచ్చును. ఇపుడు చెప్పబోవు ఈ మూడు శ్లోకములున్ను 'గీతాసారమని' 'సంక్షిప్తగీత' యని ప్రసిద్ధికెక్కినవి.

51. బుద్ధ్యా విశుద్ధయా యుక్తో ధృత్యాఽఽత్మానం నియమ్య చ
శబ్దా దీన్విషయాం స్త్యక్త్వా రాగద్వేషౌ వ్యుదస్య చ.

52. వివిక్తసేవీ లఘ్వాశీ యతవాక్కాయ మానసః
ధ్యానయోగపరో నిత్యం వైరాగ్యం సముపాశ్రితః

53. అహఙ్కారం బలం దర్పం కామం క్రోధం పరిగ్రహమ్
విముచ్య నిర్మమశ్శాన్తో బ్రహ్మ భూయాయ కల్పతే

వ్యాఖ్య :- ఈ మూడు శ్లోకములున్న గీతాసారముగా చెప్పబడును. తరించుటకు కావలసిన సాధన సంపత్తియంతయు వీనియందుగలదు. ఈ మూడు శ్లోకములందును తెలుపబడిన సాధనలను చక్కగా అనుష్ఠించినచో మనుజుడు బ్రహ్మసాక్షాత్కరము (మోక్షమును) తప్పక పొందగలడు (బ్రహ్మబూయాయ కల్పతే). సాధన విధానము, దాని ఫలితములను రెండును ఇచట పేర్కొనబడినవి. బ్రహ్మైక్యరూపమగు మహోన్నత ఫలితమును గలుగజేయునవి యగుటవలన ముముక్షువు శ్రద్ధతో వానిని ఒక్కొక్కటిగ చక్కగ సాధించి, క్రమముగ అన్నిటిని సాధించవలెను.

'విశుద్ధయా'- 'శుద్ధయా' అని చెప్ప 'విశుద్ధయా' అని చెప్పుటవలన బుద్ధి ఒకింత శుద్ధముగానున్నచో చాలదనియు, మిక్కిలి శుద్ధముగా నుండవలెననియు స్పష్టమగుచున్నది. అత్యంత నిర్మలమైన అద్దమందే ముఖము స్పష్టముగ గోచరించును గదా!

'ధృత్యా' - మనస్సు సామాన్యముగ లొంగునదికాదు. దానిని జయించుటకు, నిగ్రహించుటకు ఎంతయో ధైర్యమవసరము. ఆత్మ పిరికిపందలచే పొందబడునది కాదు.

'కశ్చిద్ధీరః'- అనునట్లు ధైర్యవంతుడే మనస్సును లొంగదీసికొని ఆత్మను బొందును.

'ఆత్మనం నియమ్య చ'- మనస్సును, ఇంద్రియములను నిగ్రహించినచో అధ్యాత్మ క్షేత్రమున ఎవరును విజయశ్రీని జేబట్టజాలరు. సాధన క్రమములో మనస్సంయమము అత్యంత ప్రధానమైయున్నది. 'నియమ్య' అని చెప్పుటచే మనస్సును బాగుగ నిగ్రహించవలెనని ఆదేశించడమైనది.

'శబ్దాదీన్విషయం స్త్యక్త్వా' - శబ్దాది దృశ్యవిషయములవెంట పరుగిడువారు ఆత్మానుభవము నెన్నటికిని బొందజాలరు. మనస్సు బహిర్ముఖత్వమును వీడి అంతర్ముఖమై ఆత్మ ధ్యానమందు నెలకొనియుండవలెను.

'వివిక్త సేవీ'- ఏకాంతస్థలమున నివసించవలెను. లేక గృహమందు ధ్యానమునకు ప్రతిబంధములేని ఒకానొక గదిని ఏర్పాటు చేసికొని అందు బ్రహ్మనిష్ఠాదులను జరుపుకొనవచ్చును. సాధనదశలో బహుజనమధ్యమున నుండినచో చిత్తమునకు విక్షేపము కలుగును. కావున ఏకాంతముగ ధ్యానాదులను శీలించవలెనని చెప్పబడినది.

'లఘ్వాశీ'- మితాహారమును గైకొనవలెను. అధికముగా భుజించుటవలన ఆరోగ్యము చెడుటయే గాక, ధ్యానమున్ను సరిగా జరుగదు. శరీరము ఎంత తేలికగా నుండిన అంతమంచిది. అయితే కేవల శుష్కోపవాసాలు పనికిరావు. యుక్తాహారవిహారుడై యుండవలెను. సాధకుడు ఆహార విషయమై కడుజాగరూకుడై యుండవలెను. ఆహారము వలననే శరీరము, మనస్సున ఏర్పడును కావున ధ్యానానుకూలమగు సాత్త్విక, మితాహారమునే సేవించవలెను. ఆధ్యాత్మిక సాధన రూప సౌధమునకు ఆహార నియమము పునాది వంటిది. కాబట్టి దాని విషయమై బహుజాగ్రత్త వహింపవలెను. ఇదివఱలో గీతయందు భగవానుడు దానిని గూర్చి పలుమార్లు హెచ్చరించియుండిరి. ఇపుడు గీత పరిసమాప్తమగుచున్నందువలన తిరిగి జ్ఞాపకము చేయుచున్నారు. గీతలోని 701 శ్లోకముల సారము 3 శ్లోకములలో ఇచట చెప్పబడుచున్నప్పుడు ఆ శ్లోకముందు చేర్చబడు అంశములు (ఆహారసంయమాదులు) ఎంత ప్రధానమైనవో యోచించుకొనవచ్చును. కావున ఆహార విషయమై జాగ్రతవహించుట చాలా ముఖ్యమైనది.

'యతవాక్కాయ మానసః'- వాక్కును, శరీరమును, మనస్సును అదుపులో నుంచుకొనవలయును. మదపుటేనుగును మావటివాడు అంకుశముచే స్వాధీన పఱచుకొనునట్లు సాధకుడు భక్తిజ్ఞానాదులచే, వివేకముచే పై మూడింటిని తన యధీనమందుంచు కొనవలెను. తాను చెప్పినట్లు అది నుడువవలెనే కాని అది చెప్పినట్లు తాను ఆడగూడదు.

'ధ్యానయోగపరోనిత్యం'- 'నిత్యం' అని చెప్పుట వలన, ఒకపుడు ధ్యానశీలుడై, దైవచింతనాపరుడై మఱియొకపుడు దృశ్య విషయాదులందు, విచ్చలవిడిగ తిరుగరాదని, ఆదేశించడమైనది. అట్టి స్థితి ప్రారంభములో సాధ్యము కాకున్నను, అభ్యాసముచే క్రమముగా సిద్ధించును. ధ్యానమునుండి బయటకు వచ్చినపుడు కూడ ఆ ధ్యానకాలస్థ ప్రశాంత సాత్త్వికవాతావరణముచే కాపాడుకొనవలెను.

'వైరాగ్యం సముపాశ్రితః' - శ్రితః - ఆశ్రయించినవాడు
ఆశ్రితః - బాగుగ ఆశ్రయించినవాడు
ఉపాశ్రితః - ఇంకను బాగుగా ఆశ్రయించినవాడు
సముపాశ్రితః - లెస్సగా సంపూర్ణముగ ఆశ్రయించినవాడు

'సముపాశ్రితః' అని చెప్పుటవలన వైరాగ్యమును పరిపూర్ణముగ లెస్సగ నాశ్రయించవలెనని బోధింపబడినది. ఏలయనగా మందవైరాగ్యయుతుని మాయ ఒక్క ఊపులో పడగొట్టివైచును. *

***ఆపాత వైరాగ్యవతో ముముక్షూన్ భవాబ్ధిపారం ప్రతియాతముద్యతాన్**
ఆశాగ్రహో మజ్జయతేఽన్తరాలే నిగృహ్య కంఠం వినివర్య వేగాత్

(వివేకచూడామణి - శ్రీశంకరాచార్యులవారు)

మందవైరాగ్యముగల ముముక్షువులను సంసార సాగరమున ఆశ యను మొసలి గట్టి కంఠము పట్టుకొని శీఘ్రముగా ముంచివైచుచున్నది.

(తరువాయి వచ్చే సంచికలో)

పరమపూజ్యులూ, పవిత్ర మూర్తులూ మహాపండితులూ, గురువరేణ్యులు మంత్రాలయ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సుబుధేంద్ర తీర్థ శ్రీపాదులవారు!

మంత్రాలయ శ్రీరాఘవేంద్ర మహాపీఠంతో నాకు రెండున్నర దశాబ్దాల పైచిలుకు భక్తి భావం ఉన్నది. నా శ్రేయోగాములు ప్రసిద్ధ పారిశ్రామికవేత్త, సుహృదయులైన శ్రీమాన్ టి.జి. వెంకటేష్‌గారు తమ కారునిచ్చిపంపగా తొలి దర్శనం చేసుకున్నాను. ఎమ్మిగనూరులోని ఎం.జి బ్రదర్స్ కంపెనీవారు మనిషిని తోడిచ్చి పంపగా మరొకసారి దర్శనం చేసుకున్నాను. అక్కడ కార్యాలయం యాజమాన్యం వారితోగల ప్రేమాభిమానాలు సంపాదించి అనేకానేక పర్యాయములు సంవత్సర సంవత్సరమూ మంత్రాలయ రాఘవేంద్ర మఠ దర్శనం చేసుకుంటూ, పారంపర్యంగా పీఠాధీశుల దర్శనమూ, ఆశీస్సులూ, శేషవస్త్ర బహుమానం పొందుతూ వచ్చాను. భోజనశాలలో గౌరవాతిథుల కిచ్చే భోజనశాలలో ప్రత్యేక ఆదరణతో భోజన ఫలహారములను భుజించేంతటి ఆప్యాయతను సంపాదించాను.

అప్పుడు అపార ప్రేమాభిమానాలు చూపించే బహుభాషా పండితుడూ, సదా చిరునవ్వులు కురిపించే- మహాభాగునితో భాషించడం సాక్షాత్తూ రాఘవేంద్రునితో మాట్లాడిన అనుభూతి కలిగింది. వారిపై వాత్సల్య భక్తి కలిగింది. వారి ముఖ కవళికల్లో రాఘవేంద్రుని దర్శించిన అనుభూతి కలిగింది. ఆయనే మంత్రాలయ పీఠాధీశులు కాగలరనే పూర్ణ విశ్వాసమూ ఆనాడే జనించింది. రాఘవేంద్రస్వామి కున్నంత వర్చస్సు ఆయన ముఖ బింబంలో ద్యోతకమయింది. బృందావనంలోని రాఘవేంద్రులు ఆశీర్వదిస్తున్నట్లూ అనుభూతి కలిగింది. ఆ ముఖ కవళికల్లో రాఘవేంద్రుని తేజస్సు, పాండిత్యమూ వీక్షించిన నేను ఆయన భవిష్యత్పీఠాధిపతి కాగలరని విశ్వసించాను. నా విశ్వాసం నిజమైంది. ఈ అపర రాఘవేంద్రుల పాద యుగళికి శిరసా మనసా నమామి అంటున్నాను. నేను అనుకున్నట్టు ఈ పండితసత్తముడు మంత్రాలయ పీఠాధీశులు కావడం నాకెంతో ఆనందంగా ఉన్నది. శ్రీశ్రీ సుబుధేంద్ర తీర్థుల పాదయుగళికి నా నమస్కారములు తెలియజేస్తున్నాను. ఆయన్ను స్వయంగా దర్శించగలననే ఆశాభావం కలుగుతున్నది.

మనం మన బాంధవ్యాలను మరచిపోతున్నాం! ప్రేమను పంచుకోలేకపోతున్నాం!

మాతృభాషాధ్యయనం చేయనివారికి బాంధవ్యాలూ, బాంధవ్య సొగసులూ అవగాహనం కావు! పూర్వులు గ్రాహ్యమయ్యేట్లు గేయరూపంలో అందించిన అందమైన సొగసుల్ని ఆస్వాదించాలంటే పాతపాటల పూదోటను వెదకాలి! వొంటబట్టించుకోవాలి! ఆనాటి కుటుంబ సహజీవనాన్ని అవగాహన చేసుకోవడానికీ చిన్న గీతమునందిస్తున్నాను!

కలవారి కోడలూ - కలికి కామాక్షీ
కడుగుచున్నది పప్పు - కడవలో పోసీ
అప్పుడే వచ్చెను! ఆమె పెద్దన్న
కాళ్లకూ నీళ్ళిచ్చి - కన్నీరు నింపె
ఎందుకమ్మా కన్నీళ్లు- ఏమి కష్టాలూ
తుడుచుకో చెల్లెలా- ముడుచుకో కురులూ!
పోయి మీవారితో చెప్పి రావమ్మా!

-అని బుజ్జగిస్తాడు.

పట్టె మంచము మీద పడుకున్న మామా
మా అన్నలొచ్చారు మమ్మంపుతారా?
నే నెరుగ నే నెరుగ! నీ అత్తనడుగు!
కుర్చీపీట మీద కూర్చున్న అత్త!
మా అన్నలొచ్చారు మమ్మంపుతార?
నేనెరుగ నేనెరుగ- నీ బావనడుగు
భారతము చదివేటి బావ! పెదబావ
మా అన్నలొచ్చారు మమ్మంపుతార!
నేనెరుగ నేనెరుగ- నీ అక్క నడుగు
వంటచేసే తల్లి వంటింటి అక్క
మా అన్నలొచ్చారు - మమ్మంపుతారా!
నేనెరుగ నేనెరుగ - నీ భర్త నడుగు!
రచ్చలో కూర్చున్న రాజేంద్ర భోగి
మా అన్నలొచ్చారు - మమ్మంపుతారా!
కట్టుకో చీరను- పెట్టుకో సొమ్ములూ
ఎత్తుకో బిడ్డనూ- ఎక్కు అందలము
పోయి రావమ్మా- నీ వారితో
పుట్టినింటికి - సుఖముగానూ

-ఆనాటి కట్టుబాట్లను చూడండి. పురుడు పోసుకోవడం కోసం ఎంతమంది కుటుంబ సభ్యులను వినయంగా అడిగి అనుమతి తీసుకుని వెళ్ళేవారో! సాంప్రదాయానికీ పెద్దలకూ యిచ్చే మర్యాద! ఆ మర్యాద గౌరవాల్లోనే అందరి ఆశీస్సులను గ్రహించే సౌభాగ్య అంతరార్థం ఉండేది! ఇప్పుడా సాంప్రదాయాన్ని ఎంతమంది పాటిస్తున్నారు? మనం ప్రాతః సంజోల్లో పాతను తలచుకుంటే అది కొత్త అనిపిస్తుంది.

శ్రీశుకబ్రహ్మాశ్రమ పీఠాధీశులు శ్రీశ్రీ విద్యానంద స్వరూపానంద గిరిస్వామి వేద సదస్సు కృత ధర్మ ప్రతీకలు

వేదాలు :

వేదాలు భారతీయ ధర్మానికి ప్రాణాలు. భారతీయ దర్శనాలకు మూలస్థానాలు. భారతీయులకు ఒక అమూల్య సంపద. ఇవి భారతీయ సాహిత్యంలో సర్వ ప్రథమ గ్రంథాలు. అంతేగాదు ప్రపంచ సాహిత్యంలోనే సర్వ ప్రథమ, సర్వ ప్రాచీన గ్రంథాలు వేదాలు. ఈవేదాలు జ్ఞానాలకు ఆలవాలాలు. జ్ఞానదీప గృహాలు, విజ్ఞానభాండాగారాలు.

భారతీయ సంస్కృతియొక్క చరిత్రలో వేదాలస్థానం అతి మహత్త్వ పూర్ణము. వేదాల యొక్క దృఢమైన ఆధారశిల (కడగాలు) పైననే భారతీయధర్మం, సభ్యత, సంస్కారం నిలబడియుంది. ఋషులు సర్వేన్ద్రియాలను నిగ్రహించి, ధ్యానిమగ్నులై, ఆవృత్త చక్షువులైన సాక్షాత్కారించుకొనిన ధార్మిక, ఆధ్యాత్మిక వాఙ్మయ రాశియే వేదాలు.

లిపిలేని సమయంలో ఒకరి నుండి ఒకరు కంఠస్థం చేసి రక్షించిన వాఙ్మయమే వేదాలు. కాబట్టి వేదాలకు శ్రుతులు అని కూడా మరో పేరు. లౌకిక, భౌతిక వస్తువులను చూడడానికెట్లు మనకు కళ్ళు, లెన్సు (యాంత్రిక కళ్ళు) అవసరమో అట్లే లౌకిక విషయాలతోపాటు అలౌకిక తత్త్వాలను, రహస్యాలను తెలుసుకోవడానికి వేదాలు అవసరము.

మాన్యులూ, మహా పండితులు
శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ స్వామి వారు

వేదం అంటే

ఇష్టప్రాప్తి అనిష్ట నివృత్తు (పరిహారం)లకు అలౌకికోపాయాలను తెలిపేది వేదము.

'ప్రత్యక్షేణానుమిత్వావా
యస్తుపాయో న బుధ్వతే ।
ఏతం విదన్తి వేదేన తస్మాత్
వేదస్వ వేదతా ॥

అని అన్నట్లు ప్రత్యక్షానుమాన ప్రమాణాల ద్వారా తెలియబడని విషయాలను వేదాలు తెలియజేస్తాయి. కాబట్టి వేదానికి వేదత్వం.

వేదమనే పదం 'విద్' అనే ధాతువునుండి ఏర్పడింది. జ్ఞానమని అర్థం. తైత్తరీయంసాహితా భాష్య భూమికలో పాయణాచార్యుడు- 'ఇష్టప్రాప్తి అనిష్టపరిహారమో రలౌకిక ముపాయమో యోగ్రన్థో వేదమతి స వేదః' ఇష్టప్రాప్తికి అనిష్ట పరిహాసాలకు సంబంధించిన అలౌకికోపాయిన్నా ఏది తెలియజేస్తుందో అది వేదం' అంటూ వేదానికి నిర్వచనచేసి యున్నాడు. దేవ మిత్రుడు తన బహ్వాకృచప్రతిశాఖ్య వృత్తి ప్రారంభంలో-'విదన్తే జ్ఞాయన్తే లభ్యన్తి వా ఏభిర్ధర్మాది పరుషార్థా ఇతి వేదః' వీడి ద్వారా ధర్మం మొదలగు పురుషార్థాలు తెలియబడుతున్నవి. పొందబడుతున్నవి. కాబట్టి వేదము అని వేదమునకు నిర్వచన చేసాడు. షడ్గురుశిష్యుడు తన సర్వానుక్రమణి వృత్తి భూమికలో 'మన్త్ర బ్రాహ్మణమోరాహుర్వేద శబ్దం మహర్షమః' మన్త్ర బ్రాహ్మణ గ్రంథాలను మహర్షులు వేదమని అంటారు' అని వ్రాసియున్నారు.

వేదాలకు- శ్రుతి, అనుశ్రవం, త్రయా, ఆమ్నాయం, సమామ్నాయం, ఛన్దస్సు, స్వాధ్యయం, ఆగమం, నిగమం అని తొమ్మిది పేర్లున్నాయి.

1 గురువు- ఆచార్యుడు ఉచ్చరించడాన్ని విని శిష్యుడు తిరిగి అలా ఉచ్చరిస్తూ దీనిని నేర్చుకుంటాడు. కాబట్టి వేదానికి శ్రుతి అని, అనుశ్రమం అని పేర్లు వచ్చాయి. 'గురుముఖాదమ శ్రూయతే ఇత్యమశ్రవో వేదః' అని వాచస్పతి మిత్రుడు తత్త్వకౌముదిలో చెప్పినాడు. ఋగ్యజుస్సామ రూపంలో వేదం వున్నందున త్రయా అను పేరు కల్గింది. ఆ-సమస్తాత్- ఎప్పుడూ, మ్నా- అభ్యాసం చేయబడేది కాబట్టి వేదం ఆమ్నామం సమామ్నామం అని అనబడింది.

ఆస్తమ్భుడు తన యజ్ఞపరిభాషా గ్రంథంలో వేదలక్షణాన్ని 'మన్త్ర బ్రహ్మణయోర్వేద నామధేయమ్' అంటూ 'మన్త్రబ్రహ్మణ భాగాలకు వేద' మని పేరు అని అన్నాడు. మన్త్రాలు దేవతా స్తుతి సరకాలు, బ్రాహ్మణాలు యజ్ఞానుసారపరకాలు. అంటే యజ్ఞాలలోని వివిధ క్రియల విధివిధానాన్ని తెలిపేవి బ్రాహ్మణాలు. సయానాచార్యుల అభిప్రాయం ప్రకారం ఇష్ట ప్రాప్తి అనిష్ట పరిహాసాలకు అలౌకికో పాయాలను చెప్పేవి వేదాలు.

(తరువాయి వచ్చే సంచికలో)

పరమహంస, పరివ్రాజకాచార్య, జగద్గురు శ్రీసిద్ధేశ్వరానంద భారతీ స్వాములవారి ప్రశంస

శ్రీవిద్యాస్వరూపానందగిరి స్వాములవారు ఆధ్యాత్మిక రంగంలో సుప్రసిద్ధులైన శ్రీవిద్యాప్రకాశనందగిరి స్వాములవారి శిష్యులు. శ్రీకాళహస్తి శ్రీశుకబ్రహ్మాశ్రమము కేంద్రంగా వారు చేస్తున్న సేవ నిరుపమానము. వారు రచించిన 'వేద సదస్సు' అనే గ్రంథము ఎంతో పరిశోధనాత్మకమైనది. నాలుగు వేదములకు సంబంధించిన వివరాలన్నీ చాలా విశ్లేషణాత్మకంగా రచించి జిజ్ఞాసువులకు ఉపకారం చేశారీ రచయిత.

వేదాంగముల విశేషాలు కూడా కొన్ని యిందులో ప్రస్తావనకు వచ్చినవి. లగధుడనే జ్యోతిశ్శాస్త్రవేత్తను తెచ్చిన విషయాలలో ఆ కాలంలో ఉగాది మాఘ మాసంలో వచ్చేదని వ్రాశారు. కొన్ని వేల సంవత్సరాల క్రింద ఒకప్పుడు వైశాఖం, ఇంకా ముందు జ్యేష్ఠం- సంవత్సరాది నెలలుగా పరిగణనలో ఉండేవని పండితుల అభిప్రాయం. ఇటువంటివి ఐతిహాసిక చారిత్రక పరిణామాలను తెలియజేస్తవి.

అలానే వేదంలోని స్వర ప్రధాన్యాన్ని వివరిస్తూ వృతవధలో ఇంద్రశత్రు శబ్ద ప్రయోగంలోని ఉచ్చారణ దోషం వల్ల ఫలితం ఎలా వచ్చిందో వివరించారు.

చాలాకాలం క్రింద భారత పార్లమెంటు స్పీకరు అనంతశయనం అయ్యంగార్- ఒక జర్మన్‌సేనాపతి రెండవ ప్రపంచ యుద్ధంలో వేదమంత్రములు కొన్ని తన సేనారక్షణకు ఉపయోగపడిన సంగతిని వివరిస్తూ ప్రాచీన ఋషుల మంత్ర దర్శన మహత్త్యాన్ని కొనియాడాడని ప్రసంగించారు. దివ్యజ్ఞాన సమాజీయుడైన లెడ్ బీటరు ఒక గాయత్రీ మంత్రోపాసకుని శిరస్సు నుండి జపసమయంలో ఏడు వన్నెలుగల కాంతికిరణాలు గోపురాకారంలో సూర్య మండలం వైపు ప్రయాణం చేయటం తాను దర్శించానని వ్రాసిన సంగతి సువిదితమే. ఈ విధంగా వేద విద్యల ఉపయోగము, మహత్త్వము ఉదాహరించటం మొదలుపెడితే కొన్ని వందల సంఘటనలు తెలియజేయవచ్చు. మానవ జీవితంలో ఇహపరసుఖాలను అభీప్సితసిద్ధిని కలిగించగల శక్తి వేదవిద్యలకున్నదనటంలో ఎటువంటి సందేహం లేదు.

ఇటువంటి వేదాత్మకమైనర విశేషాలను అందించే వాఙ్మయం తెలుగులోనికి రావలసిన అవసరం చాలా ఉంది. ఆ మార్గంలో కషిచేసి శ్రీవిద్యాస్వరూపానంద గిరి స్వాములవారు ఆంధ్రులకెంతో సేవచేశారు. వారి నుంటి ఇటువంటి మరికొన్ని రచనలు రావాలని బావిస్తూ వేదృషులు వారిని ఆశీర్వదించి మరింతముందుకు నడిపించాలని ఆశిస్తున్నాను. శుభంభవతు!

పార్థివ ఆషాఢ పూర్ణిమ	నారాయణస్మరణతో
కుర్తాళం	సిద్దేశ్వరానంద భారతీ స్వామి

కృష్ణుడు వెలసిన పుణ్యక్షేత్రం!

అడుగడుగునా శరణు గురువాయురప్పా అంటూండే భక్తజనం

కోవెలలో అడుగుపెట్టగానే నలువైపులా రాసిన నారాయణనామం అలౌకికా నందాన్ని కలిగిస్తుంది. తాదాత్మ్యంతో భక్తులు చేసే నారాయణ నామ సంకీర్తనం కర్ణపేయంగా ప్రతిధ్వనిస్తుంటుంది. శంఖచక్రగదాపద్మాలను చతుర్భుజాల్లో ధరించి పుష్పమాలాలంకృతుడై కస్తూరీ తిలకాంకితుడైన చిన్నికృష్ణుని రూపాన్ని చూడగానే భక్తులు ఆనందపరవశులవుతారు. నాలుగున్నర అడుగుల ఎత్తున్న ఆ చిన్మయ మూర్తిని చూసినవారి హృదయాల్లో చింత చింతాకైనా ఉండదన్నది భక్తుల నమ్మకం. ఎన్నో బాధలతో ఈ నారాయణ సన్నిధానానికి వచ్చి శరణు వేడిన వారంతా తేలిక పడ్డ మనసుతో ఇంటికి వెళ్తారట.

కేరళలోని త్రిసూర్ జిల్లాల్లో ఉన్న గురువాయూర్ ఆలయంవద్ద ఏడాది పొడవున భక్తులు బారులు తీరుతారు. కృష్ణాష్టమి రోజయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. జనం తండోపతండాలుగా జనం వస్తుంటారు. ఆ నందనందనుడికి జ్యోతుల తోరణాలతో జోతలర్పించే సుందరదృశ్యం మరోచోట చూడలేరు.

పాతాళశిల!

ఐదువేల సంవత్సరాలక్రితం నాటిదిగా చెప్పే ఆలయ గర్భగుడిలోని నారాయణ విగ్రహం పౌరాణిక ప్రాశస్త్యమైనది. ఈ విగ్రహాన్ని బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ముగ్గురూ ఆరాధించారని పురాణేతిహాసాలు చెబుతున్నాయి. పాతాళశిలలో తయారైన ఈ విగ్రహాన్ని మొదట శివుడు బ్రహ్మకు ఇచ్చాడనీ ఆయనే దాన్ని సంతానం కోసం తపిస్తోన్న సూతపాశరుషికి ప్రసాదించాడనీ ఆయన నుంచి వారసత్వంగా కశ్యప ప్రజాపతి అందుకోగా ఆయన దాన్ని వసుదేవుడికి అనుగ్రహించాడనీ, తండ్రి నుంచి దాన్ని శ్రీకృష్ణుడు అందుకుని ద్వారకలో ప్రతిష్ఠించి పూజించాడనీ పురాణాలు చెబుతున్నాయి. స్వర్గారోహణ సమయంలో కృష్ణుడు తన శిష్యుడైన ఉద్ధవుని పిలిచి 'త్వరలోనే ద్వారక సముద్రంలో మునిగిపోతుందనీ అప్పుడు ఈ విగ్రహం నీళ్లలో తేలుతుందనీ దాన్ని దేవతల గురువైన బృహస్పతికి అందజేయమనీ చెప్పాడని పురాణ ప్రతీతి. ఉద్ధవుని సందేశం ప్రకారం బృహస్పతి – వాయుదేవుడి సహాయంతో కేరళ తీరానికి వచ్చాడట. అక్కడ ఓ కోనేరు సమీపంలో శివుడు తపస్సు చేస్తూ కనిపించి ఆ విగ్రహాన్ని కోనేటి ఒడ్డున ప్రతిష్ఠించమని చెప్పాడట. అదే ఈ విగ్రహ ప్రాశస్త్యం. ఆ కోనేరే నేటి రుద్రతీర్థం. గురువు–వాయువు ఇద్దరూ కలిసి ప్రతిష్ఠించడం వల్లే ఈ ప్రాంతం గురువాయూర్‌గా ప్రసిద్ధి చెందింది. తరువాత శివుడు పార్వతిని తీసుకుని అక్కడ నుంచి సరస్సు అవతలి ఒడ్డుకు వెళ్లిపోయాడనీ అంటారు. అదే ప్రస్తుతం శివాలయం ఉన్న మామ్మియూర్. మొదట ఇక్కడ ఆలయాన్ని విశ్వకర్మ నిర్మించగా పాండ్యరాజులు పునర్నిర్మించారనీ తరవాత భక్తులు ఇచ్చిన విరాళాలతో అభివృద్ధి చేశారనీ చెబుతారు.

నారాయణీయం!

గురువాయురప్ప బాలకృష్ణుడి రూపంలో భక్తులకీ అర్చకులకీ కలలో కనిపించి వాళ్ల తప్పొప్పుల్ని విప్పిచెప్పిన వైనం గురించిన గాథలెన్నో. ఆయన గురించి భక్తులూ, పురాణేతిహాసాలూ చెప్పేవన్నీ ఒక ఎత్తు. కవితాత్మకంగా కృష్ణణ్ణి కీర్తిస్తూ నారాయణ భట్టాతిరి రాసిన నారాయణీయం మరో ఎత్తు. 16వ శతాబ్దంలో జన్మించిన నారాయణ భట్టాతిరి పదహారేళ్లకే వేదశాస్త్రాలు ఔపోసన పట్టాడట. ఇరవై యేడేళ్లకే పక్షవాతం, కీళ్లనొప్పులతో బాధపడ్డాడట. ఎన్ని మందులు వాడినా ఫలితం లేకపోవడంతో గురువాయురప్ప పాదాల చెంత చేరాక స్వస్థత చేకూరడంతో మహావిష్ణువు అవతారంగా కృష్ణణ్ణి స్తుతిస్తూ నారాయణీయం రచించాడట.

భక్తులు గురువాయురప్పని కన్నన్, ఉన్నికృష్ణన్, బాలకృష్ణన్... అంటూ పలు పేర్లతో అర్చిస్తారు. ప్రధాన పూజకి వేకువజామున 3 గంటలకే పచ్చి మంచినీళ్లు కూడా ముట్టకుండా ఆలయంలోకి ప్రవేశించి నాదస్వరంతో చిన్నికృష్ణణ్ణి నిద్రలేపుతారు. దీన్నే నిర్మలదర్శనం అంటారు. రోజూ విగ్రహాన్ని పాలు, గులాబీ అత్తరు, కొబ్బరినీళ్లు, గంధాలతో అభిషేకించి, పట్టుపీతాంబరాలూ స్వర్ణాభరణాలతో అలంకరిస్తారు. బియ్యప్పిండి, బెల్లం, నెయ్యితో చేసిన తీపిరొట్టెలు, కొబ్బరి ఉండలు, కొబ్బరిపాలు, బెల్లం, బియ్యంతో చేసిన పాయసం, పాలలో ఉడికించిన పిండి రొట్టెల్ని స్వామికి నైవేద్యంగా పెడతారు. పుత్తడితో చేసిన స్వామి ఉత్సవ విగ్రహాన్ని అంబారీ ఎక్కించి మేళతాళాలతో ప్రహరీలోపల ఆలయం చుట్టూ మూడుసార్లు తిప్పుకొస్తారు. 108 దివ్యదేశాల్లో ఈ ఆలయం లేకపోయినప్పటికీ వేద పద్ధతిలో పూజలు నిర్వహించడంవల్లే వైష్ణవులకు గురువాయూర్ పరమపవిత్ర ప్రదేశంగా మారింది.

చిన్నారులకు అన్నప్రాశన

గురువాయురప్ప సన్నిధిలో రోజూ ఎంతోమంది చిన్నారులకు అన్నప్రాశన నిర్వహిస్తారు. ఇలా చేయడంవల్ల భవిష్యత్తులో ఆ పిల్లలకి ఎలాంటి విపత్తూ వాటిల్లవనేది భక్తుల విశ్వాసం. అలాగే స్వామి సమక్షంలో వివాహబంధం ద్వారా ఒక్కటైతే జీవితం ఆనందమయంగా ఉంటుందన్న నమ్మకంతో ప్రముఖుల నుంచి సామాన్యులవరకూ ఇక్కడ పెళ్లిళ్లు చేసుకునేందుకు ఇష్టపడతారు. అందుకే కేరళలో మరే గుడిలో లేనన్ని కల్యాణాలు ఇక్కడ జరుగుతుంటాయి. ఇక్కడ నిత్యం జరిగే మరో వేడుక తులాభారం. తమ బరువుకి సమానంగా అరటిపండ్లు, బెల్లం, కొబ్బరి కాయలు, పంచదారల్ని స్వామివారికి నివేదిస్తారు భక్తులు.

గజరాజ సేవ!

గజరాజుల ప్రస్తావన లేని గురువాయూర్‌ని ఊహించలేం. ముఖ్యంగా స్వామిని సేవించిన పద్మనాభన్, కేశవన్‌ల గురించిన గాథలెన్నో. ఎత్తుగా సాధుస్వభావంతో ఉండే పద్మనాభన్ జీవించి ఉన్నంతవరకూ స్వామి సేవలోనే గడిపించడట. 1931లో అది చనిపోయినప్పుడు స్వామి నుదుట ఉన్న గంధంబొట్టు రాలి పడిపోయిందట. పద్మనాభన్ వారసత్వాన్ని అందిపుచ్చుకుంది కేశవన్. అచ్చం దానిలానే స్వామిని సేవించేదట. తిడాంబుని ఎక్కించినంతసేపూ భక్తితో ముందు కాలుని ఎత్తిపెట్టుకునే ఉండేదట. అందుకే దీన్ని గజరాజు అన్న పేరుతో సత్కరించారు. 1976లో ఏకాదశి రోజున ఉదయాన్నే స్వామికి అభిముఖంగా తిరిగి దేహాన్ని చాలించిందట. ఆలయానికి సుమారు 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న పున్నత్తూర్ కోటలోనే దేవస్థానానికి చెందిన ఏనుగులశాల ఉంది. అందులో సుమారు 50 ఏనుగులవరకూ ఉన్నాయి.

ఇందులో కేశవన్ విగ్రహం కూడా ఉంది. ఇక్కడ జరిగే కుంభం ఉత్సవంలో భాగంగా ఏనుగుల పందాలు జరుగుతాయి. అవి చూసేందుకు జనం భారీసంఖ్యలో తరలివస్తారు. అసంఖ్యాక భక్తుల ఆదరణకు నోచుకున్న గురువాయూర్ దేవస్థానం వాద్యకళాశాలనీ, గ్రంథాలయాన్నీ, చిత్రకళా కేంద్రాన్నీ, మ్యూజియంనీ, వైద్య కేంద్రాన్నీ, ఆయుర్వేద ఆసుపత్రినీ, శ్రీకృష్ణా కాలేజీని, స్కూలునీ చక్కగా నిర్వహిస్తూ, భక్తజనులకు తన వంతు సేవల్ని అందిస్తూ, భూలోక వైకుంఠంగా భక్తుల నీరాజనాలు అందుకుంటోంది.

జీ.వి. రావ్ పేజీ

(గోటేటి వేంకటేశ్వరరావు)

ఎలాంటి పరిస్థితులలోనైనా ఆదర్శాలను విస్మరించని వారే వివేకవంతులు.

- స్వామి వివేకానంద



కళాతపస్వి కాశీనాధుని విశ్వనాథ్‌కు దాదా సాహెబ్ ఫాల్కె గౌరవం

కొన్ని అవార్డులు వ్యక్తికి గౌరవాన్ని తెచ్చిపెడితే కొన్ని వ్యక్తుల వల్ల అవార్డులకు గౌరవం వస్తుంది. విశ్వనాథ్‌గారు ఆ కోవకు చెందినవారు. 'శంకరాభరణం' సినిమాతో తెలుగు సినిమా స్థాయిని శిఖరాగ్రానికి పెంచినవారు. ఇంతవరకూ 5 జాతీయ పురస్కారాలు, 20 నంది అవార్డులు, 10 ఫిల్మ్‌ఫేర్ అవార్డులు. ఆయన చిత్రాలు సంగీత సాహిత్య ప్రధానంగా వుంటాయి. సామాజిక, మానవీయ అంశాలకు సంగీతాన్ని, సాహిత్యాన్ని జతచేసి ప్రజల మనసులను ఆకట్టుకున్న దర్శకుడాయన. ఆయన 'స్వాతిముత్యం' సినిమా ఉత్తమ విదేశీ చిత్రంగా ఆస్కార్ అవార్డుకు కూడా నామినేట్ చేయబడింది. ఇప్పటివరకు ఆయన 50 చిత్రాలకు దర్శకత్వం వహించారు. అందులో శంకరాభరణం సినిమా అంతా కొత్తవారితో అప్పటికే ఒక రికార్డ్ క్రియేట్ చేసింది. ఆ సినిమాను మిగతా భాషలలోకి అనువాదం చేసినా పాటలు మాత్రం తెలుగులోనే వుంచారు. కె.వి.మహదేవన్ సంగీతానికి అంతటి క్రేజ్ ఆ సినిమా అప్పటిలో క్రియేట్ చేసింది. జె.వి.సోమయాజులు, మంజుభార్గవిలను ముఖ్యపాత్రలలో పరిచయం చేస్తూ, చంద్రమోహన్, రాజ్యలక్ష్మిల మధ్య ప్రేమ సన్నివేశాలు, అల్లురామ లింగయ్య, నిర్మలమ్మల హాస్య సన్నివేశాలు, సరాసరి మధ్య తరగతి కుటుంబం వారు ఆనందించే విధంగా చిత్రీకరించి అందరి మెప్పు పొందింది ఆ సినిమా.

ఆ తరువాత ఆయన తీసిన సాగర సంగమం, సిరివెన్నెల, స్వాతిముత్యం, శ్రుతిలయలు, సప్తపది, స్వర్ణకమలం, స్వయం కృషి చిత్రాలు తెలుగు సినిమా ప్రతిష్టను పెంచడమే కాకుండా, తెలుగు సినిమాకు గౌరవాన్ని తెచ్చి పెట్టాయి. జీనవజ్యోతి, సిరిసిరి మువ్వ చిత్రాలు శంకరాభరణం ముందువి. తెలుగు సాంప్రదాయం, నాట్యం బ్యాక్‌గ్రౌండ్‌గా చేసిన ఆయన సినిమాలు ప్రేక్షకులు మరిచిపోలేరు.

ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాలో 1930లో జన్మించిన కె. విశ్వనాథ్ గారు ప్రస్తుతం 87 ఏళ్ల వయసులో ఆయన తెలుగు సినిమాకు చేసిన విశిష్ట సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం కాస్తా ఆలస్యం అయినా ఆయనను గుర్తించి ఆ ఆవార్డును ఇవ్వడం సంతోషదాయకం. అరుదైన ఆ గౌరవానికి ఆయన అన్నివిధాలా అర్హుడు. 1965లో సినిమా జీవితం ప్రారంభించిన ఆయన ఇప్పటి వరకు 50 సినిమాలు దర్శకత్వం వహించారు. అందులో 90 శాతం ఆణిముత్యాలు. ఆత్మగౌరవంతో దర్శకత్వం ప్రారంభించిన ఆయన సినిమా జీవితానికి ప్రస్తుతం లభించిన ఈ గౌరవాన్ని ప్రతి ఆత్మ విని ఆనందించింది. 1992లో విశ్వనాథ్‌గారు పద్మశ్రీ అవార్డుతో భారత ప్రభుత్వం సత్కరించింది. సౌండ్ రికార్టిస్ట్‌గా ప్రారంభించిన ఆయన జీవితం మలుపు తిరిగి దర్శకత్వంలో ప్రవేశించి ఎనరాలని పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టింది. హిందీ, తమిళ భాషలతో కూడా ఆయన సినిమాలు డైరెక్ట్ చేసారు. ఆ తరువాత నటుడిగా ప్రసిద్ధి పొందారు. అయినా కె. విశ్వనాథ్‌గారు పేరు వింటే మన మనసులో స్ఫురించేది ఆయన దర్శకుడని, 50 సినిమాలు తీసినా పదేపదే మనకు గుర్తొచ్చేది శంకరాభరణం సినిమా.

తెలుగువారి కీర్తిని, ఖ్యాతిని జాతీయ స్థాయిలో మళ్లీ ఒకసారి దశదిశలా వ్యాపింపచేసిన కె. విశ్వనాథ్‌గారికి, కళాతపస్వికి మా కృతజ్ఞతాభివందనములు

ఎప్పుడూ తన ట్విట్టర్‌లో వివాదం సృష్టించే రామ్‌గోపాల్‌వర్మ విశ్వనాథ్ గారికి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు వచ్చిన సందర్భంగా అన్నమాట.

✦ 'దాదా సాహెబ్'కు విశ్వనాథ్ గురువు అవార్డు ఇవ్వాలి. మీకు ఆ అవార్డు ఇప్పించడంలో నాకు ఆనందం రాదు. ఎందుకంటే మీరు ఆయనకన్నా గొప్ప దర్శకులు.

- రాంగోపాల్‌వర్మ

✦ ఎప్పుడో రావల్సిన అవార్డు ఇప్పుడొచ్చింది కాస్తా ఆలంబనగా.

- చంద్రమోహన్

✦ ఆయన సినిమా 'స్వర్ణ కమలం' నటించడమే నా అదృష్టం.

- వెంకటేష్

✦ అసాధారణ దర్శకులు కళా తపస్వి విశ్వనాథ్‌గారిని దాదా సాహెబ్ అవార్డుతో సత్కరించడం తెలుగు సినిమాకు గర్వ కారణం.

- రాజమౌళి

✦ విశ్వనాథ్‌గారికి దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు ఇవ్వడంలో ఆ అవార్డు ఘనత మరింత పెరిగింది.

- ఎస్.పి. బాలసుబ్రమణ్యం

రాజకీయాల్లో ద్వంద్వ వైఖరి

ప్రజలు ఎవరికి ఓటు వేస్తే వారు నాయకుడు కావాలి అదే ప్రజాస్వామ్యం. ఆ ఓట్లు ఎవరికి ఎక్కువ వస్తాయో వారు ప్రజాప్రతినిధిగాను ఆ ప్రజా ప్రతినిధులు ఎన్నుకున్న వారు నాయకులు, మంత్రులు, ముఖ్యమంత్రులుగాను అవుతారు. ఇదే ప్రజాస్వామ్య చట్టం. ప్రస్తుతం దేశంలో దీనికి విరుద్ధంగా జరుగుతోంది. గెలిచినవారిని ఎద్దేవా చెయ్యడం, గెలవటానికి గల కారణాలను హాస్యాస్పదం చెయ్యటం ఇవన్నీ మనం ఏర్పరచుకున్న రాజ్యాంగ చట్టాన్ని అపహాస్యం చెయ్యడమే. ఇదివరకు గెలిస్తే సహృదయంతో అంగీకరించారు. తరువాత కొన్ని రోజులకు డబ్బు, మద్యం వల్ల గెలిచారన్నారు. ఇంకొన్నాళ్ళకు బ్యాలెట్ బాక్స్ రిగ్గింగ్ అన్నారు. ప్రస్తుతం ఓటు యంత్రాలు తారుమారంటున్నారు. గెలిచినవారికి ఏవిధమైన క్రెడిట్ ఇవ్వటంలేదు. అసహనం పెరిగిపోయింది. అసూయ కట్టలు తెంచుకుంది. దానితో నోటికి ఏది వస్తే అది మాట్లాడటమే. ఇక కుటుంబ పాలన ఒక నాయకుడు అతని భార్యో, తమ్ముడో, కొడుకో, మేనల్లుడు అతనికే టికెట్. అతను ఎం.ఎల్.ఏ. ఇలా మన రాజకీయాలు మారిపోయాయి. ఈ రాజకీయ గందరగోళంలో మతాలు, కులాలు, రౌడీషీటర్లు మళ్ళీ ఇదో రభస.

పంజాబ్‌లో, మొన్న కర్ణాటక బై ఎలక్షన్లలో కాంగ్రెస్ గెలిచింది. అక్కడ ఓటింగ్ మెషిన్లు బాగానే పనిచేసాయా? కేరళలో, పశ్చిమ బెంగాల్‌లో ఓటింగ్ మెషిన్లు బాగానే పనిచేసాయా. మరి ఇంకొకరు గెలిస్తే మనకు అనుమానం.

అలాగే మన స్వప్రయోజనాల కోసం ఏవి మాట్లాడాలో ఏవి మాట్లాడకూడదో కూడా విచక్షణా జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నాం.

మన జవానులను ఎడాపెడా కాల్చి చంపేస్తున్నా జవానులను, ఆర్మీని సమర్థించ వలసినది పోయి వేర్పాటువాదులను, తీవ్రవాదులను సమర్థిస్తున్నాం. మన ప్రయోజనాల కోసం దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టేస్తున్నాం. దిగజారుడు రాజకీయాలు నడుపుతున్నాం. ఇప్పటికే ప్రజలు ఛీత్కరించు కుంటున్నారు. మనల్ని గమనిస్తున్నారు. రాజకీయ నాయకులారా మారండి. లేకపోతే నామరూపాలు లేకుండా పోతారు.

* * *

తెలుగు నేర్చుకుందాం రండి !

తెలుగు భాష అంతరించిపోతోంది అంటూ అందరూ వాపోయేవారే కాని ప్రత్యామ్నాయాలు ఎవరూ చెప్పటంలేదు. ఇదిగో నాకు తెలిసిన, తేలికైన అందరూ ఆచరించదగ్గ ప్రత్యామ్నాయం. మనం ముందు మన ఇంటినుండీ ప్రారంభిద్దాం. పెద్ద కష్టమేమీ లేదు, పైసా ఖర్చు లేదు, ఆయాసపడి, నీరసపడవలసిన అవసరం లేదు. ముందు ఈ పదిమాటలతో ప్రారంభిద్దాం.

ప్రతీ రోజూ మనం మాట్లాడుకునే తెలుగు పదాలు.

ప్రతి తెలుగువాడు విధిగా మాట్లాడవలసిన పదాలు.

కడుపుకు తిండి, వొంటికి బట్ట ఎంత అవసరమో , ఈ పదాలు మాట్లాడడము అంతే అవసరం.

ఇంకా చెప్పాల్సి వస్తే వాటికన్నా ముఖ్యం. నేను చెప్పే పది పదాలు అందరికి తెలుసు

అయినా మాట్లాడటంలేదు, ఒకవేళ వారికి తెలియదేమోనని అనుమానంతో చెపుతున్నా.

తెలిసి మాట్లాడని వారికి జబ్బేవన్నా వుందేమో వైద్యుణ్ణి సంప్రదిస్తే బాగుంటుంది.

1. mummy మమ్మీ – అమ్మ
2. daddy డాడీ – నాన్న
3. grandma గ్రాండ్ మా – అమ్మమ్మ, నాన్నమ్మ, బామ్మ
4. grandpa గ్రాండ్ పా – తాతయ్య
5. uncle అంకుల్ – పెద్దనాన్న, మావయ్య, బాబాయ్
6. aunty ఆంటీ – పెద్దమ్మ, అత్తయ్య, పిన్ని
7. milk మిల్క్ – పాలు
8. rice రైస్ – అన్నము
9. curry కర్రీ – కూర
10. curd కర్డ్ – పెరుగు

– ఈ పది పదాలు మనం రోజూ వాడుకలో వచ్చే మాటలు, కనీసం ఈ పది మాటలతో నైనా ఇంటినుంచి తెలుగు ప్రారంభిద్దాం.

బాగా చెప్పారు, ఇప్పటికే ఆలస్యమైపోయింది అన్నవారికి పాదాభివందనాలు.

నువ్వేంటి మాకు చెప్పేది, మాకన్నీ తెలుసులే అనే పెద్దలకు శతకోటి ప్రణామాలు.

* * *

తెలుగుదేశంలో తెలుగుకు కరువొచ్చింది. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా తెలుగు పట్టించుకునే నాథుడు లేడు. ఒకానొకప్పుడు ఎక్కువమంది మాట్లాడే భాష తెలుగై వుండేది. మరిప్పుడో. నాకు తెలిసిన ఇళ్ళల్లో ఇప్పటి సంతతి (జనరేషన్)కు పదిమందిలో నలుగురికి తెలుగు రాదు. విపరీతంగా ఆంగ్ల పదాలు వాడేస్తున్నాం. కొందరిళ్ళలో అయినా తెలుగు మాట్లాడటమే వచ్చు, చదవడం, రాయడం రాదు. ప్రాథమిక విద్య నుండి అంటే ఒకటవ తరగతి నుండి తెలుగును తప్పనిసరి చెయ్యాలి. ఇంగ్లీషు మీడియంలో చదువుకున్నా తెలుగు తప్పనిసరి చెయ్యాలి. తెలంగాణా, ఆంధ్రాలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు తెలుగులో తప్పనిసరిగా మాట్లాడాలి. వ్యాపారస్థలంలో, ప్రభుత్వ బస్సుల్లో, ప్రభుత్వ దుకాణాలు, కార్యాలయాల్లో తప్పనిసరిగా తెలుసు బోర్డు (పలక) ఉండాలి. సాధ్యమా అని అడిగితే సాధ్యమే, రాజు తలచుకుంటే .... అంటారుగా. కాబట్టి పాలకులకుముందు తెలుగు భాషపై మమకారం, ప్రేమ వుండాలి. వారు తెలుగును ప్రేమించాలి. అప్పుడే వారు చిత్తశుద్ధితో పనిచెయ్యగలుగుతారు. వారికి తెలియకపోతే పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, కేరళలకు వెడితే వారు నేర్పుతారు. నేర్చుకుని ఆవిధంగా వెనువెంటనే అమలుచెయ్యండి. ఇది మీ చేతిలో పని, దీనికి నిధులు అవసరం లేదు. మీయొక్క సంకల్పం, దీక్ష చాలు. తెలుగుభాషపై ఎవరికయితే ప్రేమ, గౌరవం, అభిమానం వుందో వారే ఆ పనిని చెయ్యగలరు. దయచేసి అటువంటి వారిని భాషాభిమానిని తెలుగు భాషా పరిరక్షకుడుగా నియమించాలని కోరుకుంటున్నాను.

* * *

కోతి నుండి పుట్టాడు మానవుడు

బహిరంగ ప్రదేశాలలో చుంబనం, పదుగురు మధ్యలో మనం ధరించే దుస్తులు కాస్త కురచగా వుండకుండా వుండడం మన ప్రథమ, కనీస కర్తవ్యం. అలా చెయ్యకుండా అన్నిటికి ప్రభుత్వాన్ని తప్పుపట్టడం సమంజసం కాదు. ఆ కోతులకు మాటలు వస్తే అనే ఊహ వచ్చి ఈ నాలుగు మాటలు మీతో పంచుకుంటున్నాను.

వార్నీ

ఆ మనుషులకి ఎట్టాగు సిగ్గులేదు
బహిరంగ ప్రదేశాల్లో ముద్దులు ముచ్చట్లు
వాళ్ళ స్థాయికి మనం దిగజారిపోవటమా
కాని –
మన వాళ్ళు ఇలా దిగజారిపోవడమేమిటి
మన సాంప్రదాయమేమిటి
మన గురువు ఆంజనేయస్వామి
ఎలా వుండేవాడు
ఛి ఛీ ఈ మనుషులతో చేరి
మనకు వారి బుద్ధులొచ్చేసాయి
ఏవన్న తెలుగు సినిమా పోస్టర్
చూశారేమో
దొంగ సచ్చినోళ్ళు
వీళ్ళిద్దరిని బహిష్కరించాల్సిందే

– మీ గోటేటి వెంకటేశ్వరరావు

GOTETI GRAPHICS

- Visiting Cards
- Invitation Cards
- Wedding Cards
- Journals
- Books
- Annual Reports

Souvenirs &

COMPLETE OFFICE STATIONERY PRINTING

Digital Printing
Offset &
Mini Offset
Soft, Hard, Spiral
BINDING

64 (16), Thambiah Road, West Mambalam,
Chennai - 600 033. INDIA **Tel : 2474 2091, 2371 6322**
E : gotetigraphics@gmail.com

Date of Publication - 3rd of every month
PRAMUKHANDHRA
May 2017

REGN. No. TN/CC(S)DN/177/15-17
Licensed to Post without Prepayment. WPP No. TN/PMG(CCR)WPP-656/15-17
Registered with Registrar of Newspapers for India RNI No. 67369/97